RNI NO:APTEL/2018/76747

# నవతరం

తెలుగు దినపత్రిక

NAVATARAM TELUGU DAILY

ఎడిటర్: శిరిగిరి వరదరాజు

పబ్లిష్: రాజమహేంద్రవరం, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లా, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, వెస్ట్ గోదావరి సంపుటి:11 సంచిక: 38 మంగళవారం, 17-02-2026 పేజీలు:4 వెల:1.00



## ఉత్తరాంధ్ర ఉద్దండ పిండం......!

### రాజకీయ ధ్రువతార.....!

**బొత్స సత్యనారాయణ గారితో ఒక ప్రత్యేక ప్రయాణం......!**

**రాజకీయాల్లో పదవులు రావచ్చు.. పోవచ్చు.....!.. ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఈ రాజకీయ నాయకునికి నేటి వరకు లేనంత బలమైన నాయకత్వం ప్రజాదరణ కలిగిన ఏకైక నాయకుడు.....!... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గాని లేక నవ్యాంధ్రలో గాని బలమైన సామాజిక వర్గానికి ప్రీతి పాత్రుడు......!.. అయితే నేటి పరిస్థితులలో బీసీ కాపుగా అధికారికంగా ఉన్నప్పటికీ కాపు, బలిజ, ఒంటరి, తెలగ అనే కాపు సామాజిక వర్గానికి మమేకమైన ఏకైక నిబద్ధత కలిగిన నాయకుడు.....!.. రాజకీయాలలో క్షేత్రస్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు అన్ని పదవులను అవలీలగా అనుభవించిన చరిత్ర కలిగిన రాజకీయ కుటుంబం, రాజకీయ నాయకుడు......!.. రాజకీయ పరిజ్ఞానం తెలియని అవివేకులు మాత్రమే తనకు తక్కువగా అంచనా వేస్తారు.....!..**

**నవతరం, ఉత్తరాంధ్ర**

కానీ ప్రజాహృదయాల్లో చెరగని ముద్ర వేయడం అందరికీ సాధ్యం కాదు. ఉత్తరాంధ్ర మట్టి నుంచి ఉద్భవించి, రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్నధీశాలి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రతిపక్ష నేత శ్రీ బొత్స సత్యనారాయణ, కొనసాగుతున్నారు, విజయనగరం జిల్లా అందించిన ఈ అజేయ శక్తి, నేడు రాష్ట్ర రాజకీయాల్లో ఒక చుక్కానిగా నిలుస్తున్నారు.

**నాయకత్వానికి నిలువుటద్దం..**

బొత్స సత్యనారాయణ అంటే కేవలం ఒక పేరు కాదు.. అదొక నమ్మకం. కష్టాల్లో ఉన్న కార్యకర్తకు కొండంత అండగా నిలవడం ఆయన నైజం. ఆయన ఒక జిల్లాకు పరిమితం కాదు, కేవలం నవ్యాంధ్రకే కాదు సమైక్యాంధ్రలో కూడా తనకు తానే సాటినినిరూపించుకోగల సమర్థుడు. సాధారణ స్థాయి నుంచి ఎదిగి, ఎన్నో కీలక శాఖలకు మంత్రిగా పనిచేసిన అనుభవం ఆయన సొంతం. మున్సిపల్ శాఖ కావచ్చు, విద్యా శాఖ కావచ్చు.. ఆయన ఏ బాధ్యత తీసుకున్నా అక్కడ తనదైన ముద్ర వేశారు.

**బొత్స కుటుంబం..**

**ఆత్మీయతకు కేరాఫ్ అడ్రస్..**

బొత్స గారి విజయం వెనుక ఆయన కుటుంబ సభ్యుల తోడ్పాటు ఎంతో ఉంది. 'బొత్స కుటుంబం' అంటే కేవలం ఒక కుటుంబం కాదు, అదొక మహా వృక్షం. జిల్లాలోని ప్రతి కార్యకర్తను తమ కుటుంబ సభ్యుడిగా భావించే గుణం వారిని జనాలకి మరింత దగ్గర చేసింది. నిరాడంబరత, ఆత్మీయత ఆ కుటుంబం ఇచ్చే గొప్ప కానుకలు.

**కార్యకర్తల గుండెల్లో 'బొత్సన్న'..**

ఒక సామాన్య కార్యకర్తకు సైతం అందుబాటులో ఉండే నాయకుడు ఆయన. "బొత్సన్న ఉన్నాడు.. మాకు భయం లేదు" అని వేలాది మంది కార్యకర్తలు ధైర్యంగా చెబుతున్నారంటే, అది ఆయన సంపాదించుకున్న అతిపెద్ద ఆస్తి. అధికారం ఉన్నా లేకపోయినా, ఆయన నివాసం ఎప్పుడూ జనంతో కలకలలాడుతూనే ఉంటుంది. ఎందుకు ఆయన ప్రత్యేకం, ఆయన ఒక వ్యూహకర్త..

రాజకీయ చదరంగంలో ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేయడంలో ఆయన మేధస్సు సాటిలేనిది. అభివృద్ధి ప్రదాత: ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి, ముఖ్యంగా విజయనగరం జిల్లా రూపురేఖలు మార్చడంలో ఆయన చేసిన కృషి మరువలేనిది. వాగ్ధాటి: శాసనసభలో అయినా, మండలిలో అయినా ప్రజా సమస్యలపై ఆయన వినిపించే గొంతు ప్రతిపక్షాలకు సింహస్వప్నం.

**నిబద్ధత:** పార్టీ ఏదైనా, నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ఉండటం ఆయన గొప్పతనం.

**నేటి తరానికి ఆదర్శం:** ప్రస్తుతం శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఆయన పోషిస్తున్న పాత్ర అత్యంత కీలకం. అనుభవం, గంభీరత, మరియు సహనం కలగలిసిన ఆయన నాయకత్వం నేటి యువ నాయకులకు ఒక పాఠం. రాజకీయాల్లో గెలుపోటములు సహజం, కానీ నిరంతరం ప్రజల కోసం పరితపించే మనసు ఉండటం అరుదు. ఆ అరుదైన గుణమే బొత్స సత్యనారాయణ గారిని ఒక లెజెండ్‌గా నిలబెట్టింది. నిరంతర ప్రజా సేవలో, కార్యకర్తల సంక్షేమంలో.. ఆయన ప్రస్థానం అప్రతిహతం!"

### దశాబ్దాల పాటు ప్రజా సేవలో అగ్రగామిగా నిలిచిన ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ

## మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యం పొంది, దశాబ్దాల పాటు ప్రజా సేవలో అగ్రగామిగా నిలిచిన ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ, మాజీ మంత్రి గౌరవనీయులు బొత్స సత్యనారాయణపై ఇటీవల కిరాక్ ఆర్పీ చేసిన వ్యాఖ్యలు నాకు తీవ్రంగా అభ్యంతరకరంగా అనిపించాయి. ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజం. విధానాలపై, ప్రభుత్వ నిర్ణయాలపై, రాజకీయ వైఖరిపై ఎవరైనా తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచవచ్చు. అయితే వ్యక్తిగత స్థాయికి దిగజారి, సీనియర్ నాయకుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడడం ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు విరుద్ధం.

బొత్స సత్యనారాయణ గారు ఉత్తరాంధ్ర అభివృద్ధికి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న నాయకుడు. వేలాది మంది కార్మికులకు దిశానిర్దేశం చేసిన వ్యక్తి, ప్రాంతీయ సమస్యల పరిష్కారంలో ఆయనే కృషి చేశారనేది నిజం. రాజకీయాల్లో ఆయన అనుభవం, ప్రజల్లో పొందిన విశ్వాసం - ఇవన్నీ గౌరవానికి పాత్రమైనవి. రాజకీయ వ్యతిరేకాలు ఉండవచ్చు. అభిప్రాయ భేదాలు సహజమే. కానీ మన సంస్కృతి, పెద్దలను గౌరవించే ధోరణిని మరవకూడదు. మాట ఒక శక్తి. అది నిర్మాణాత్మకంగా ఉపయోగిస్తే సమాజాన్ని ముందుకు తీసుకెళుతుంది; లేకపోతే విభేదాలను రెచ్చగొడుతుంది. ప్రజావేదికను వ్యక్తిగత దూషణలకు వేదికగా ఉపయోగించడం సరికాదు.

ఉత్తరాంధ్ర ప్రజల పరస్పర గౌరవాన్ని, రాజకీయ సంస్కారాన్ని ఎప్పటికీ నిలువుదలగా భావిస్తాము. వ్యక్తిగత దాడులు, అవమానకర వ్యాఖ్యలు ప్రజాస్వామ్య చర్చల స్థానాన్ని దిగజార్చుతాయి. కాబట్టి కిరాక్ ఆర్పీ చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకొని, సీనియర్ నాయకుల పట్ల తగిన గౌరవం చూపాలని నేను స్పష్టంగా కోరుతున్నాను. భవిష్యత్తులో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజాస్వామ్యం వృద్ధి చెందాలంటే చర్చలు విలువలతో, విషయపరంగా కొనసాగాలి. అదే ప్రజలకు, సమాజానికి మేలు చేసే మార్గం.

**దువ్వాడ శ్రీధర్ బాబా**

## ఢిల్లీలో ప్రారంభమైన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ వేదికగా 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సులో 80కి పైగా దేశాల నేతలు, 500 మందికి పైగా గ్లోబల్ ఏఐ నిపుణులు, సీఈఓలు, పరిశోధకులు పాల్గొంటున్నారు. సమ్మిళిత వృద్ధి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో




కృత్రిమ మేధ (ఏఐ) పాత్రపై ఈ సదస్సులో ప్రధానంగా చర్చిస్తారు. గ్లోబల్ సౌత్‌లో ఈ స్థాయిలో ఏఐపై సదస్సు జరగడం ఇదే ప్రప్రథమం కావడం విశేషం. ఫిబ్రవరి 20 వరకు ఐదు రోజుల పాటు ఈ సదస్సు కొనసాగుతుంది. ఫిబ్రవరి 19న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభోపన్యాసం చేస్తారు. సమ్మిళిత, బాధ్యతాయుతమైన ఏఐపై భారత్ విజన్‌ను, ప్రపంచ దేశాల సహకారంపై ఆయన తన ప్రసంగంలో దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సదస్సులో 20 దేశాల అధినేతలు, 60 మంది మంత్రులు, ఉప మంత్రులు పాల్గొంటున్నారు. ఈ సదస్సులో భాగంగా నిర్వహిస్తున్న 'ఏఐ ఫర్ ఆల్', 'ఏఐ బై హర్', 'యువ ఏఐ' పేర్లతో మూడు గ్లోబల్ ఇంపాక్ట్ ఛాలెంజ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ ఛాలెంజ్‌లకు 60 దేశాల నుంచి 4,650కి పైగా అప్లికేషన్లు రావడం, బాధ్యతాయుత ఏఐ ఆవిష్కరణలలో భారత్ గ్లోబల్ హబ్‌గా ఎదుగుతోందనడానికి నిదర్శనంగా నిపుణులు పేర్కొంటున్నారు. వీటిలో ఫైనలిస్టులుగా ఎంపికైన 70 బృందాలు ఫిబ్రవరి 16, 17 తేదీల్లో భారత్ మండపం, సుష్మా స్వరాజ్ భవన్‌లలో తమ ఆవిష్కరణలను ప్రదర్శిస్తాయి. ఇదే క్రమంలో, ఫిబ్రవరి 18న ఐఐటీ హైదరాబాద్ భాగస్వామ్యంతో 'ఏఐ, దాని ప్రభావం' అనే అంశంపై రీసెర్చ్ సింపోజియం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ఎస్టోనియా అధ్యక్షుడు అలర్ కారిస్ హాజరవుతున్నారు. ఈ సింపోజియంలో ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాత ఏఐ మార్గదర్శకులు, పరిశోధనా సంస్థలు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోవడం జరుగుతుంది.

## చంద్రబాబు ముందుచూపు ఉన్న నేత: గేట్స్ ప్రశంస



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో సరికొత్త అధ్యాయానికి తెరలేచింది. రాష్ట్ర ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో నవ్యాంధ్రకు కొత్త దశ-దిశ లభిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా సాధికారత, సంపద సృష్టి లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ సోమవారం అమరావతిలో పర్యటించారు. ఈ సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. బిల్ గేట్స్ రాకను చారిత్రాత్మకమని అభివర్ణించిన సీఎం, ఈ భాగస్వామ్యం రాష్ట్ర ప్రజల సాధికారతకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. 1997లో తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటు ఆవశ్యకతను వివరించిన నాటి నుంచి తమ మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా నిలుపుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు విజనరీ అని ఆనాడే తెలిసింది ఈ సమావేశంలో మాట్లాడిన బిల్ గేట్స్, భారత డిజిటల్ విప్లవంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. తాను తొలిసారి చంద్రబాబును కలిసినప్పుడే ఆయన ఆలోచనల్లోని ముందు చూపును గ్రహించానని వెల్లడించారు. ఆ రోజుల్లో ఈ విషయంలో నాటి సింగపూర్ ప్రధాని మాత్రమే చంద్రబాబుకు కొంత సమీపంలో ఉండేవారని వ్యాఖ్యానించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా వ్యవసాయంలో ఏఐని ఈ స్థాయిలో వినియోగించడం లేదని, కానీ ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో ముందుండటం గొప్ప పరిణామమని అభినందించారు. విపత్తుల నిర్వహణలో టెక్నాలజీతో ప్రాణనష్టం నివారించే వ్యవస్థను ఏర్పాటు చేయడాన్ని ప్రశంసించారు. చంద్రబాబు తనకు "గుడ్ ఓల్డ్ ఫ్రెండ్" అని బిల్ గేట్స్ సరదాగా వ్యాఖ్యానించారు.

**2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్డీపీగా రాష్ట్రం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌పై బిల్ గేట్స్‌కు సమగ్రమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. 2047 నాటికి రాష్ట్రానికి నిర్దేశించుకున్న లక్ష్యాలను వివరించారు. రాష్ట్ర జీఎస్డీపీని ప్రస్తుత 180 బిలియన్ డాలర్ల నుంచి 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చడం, తలసరి ఆదాయాన్ని 3,400 డాలర్ల నుంచి 42,000 డాలర్లకు పెంచడం, ఎగుమతులను 20.7 బిలియన్ డాలర్ల నుంచి 450 బిలియన్ డాలర్లకు వృద్ధి చేయడం వంటి లక్ష్యాలను పేర్కొన్నారు. అలాగే నిరుద్యోగాన్ని 2 శాతానికి తగ్గించడం, మహిళా కార్మికుల భాగస్వామ్యాన్ని 80 శాతానికి పెంచడం, సంపూర్ణ అక్షరాస్యత సాధించడం వంటివి తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు.

**విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రాధాన్యం**

రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 13.4 లక్షల మంది విద్యార్థుల కోసం ఓఆర్ఎఫ్ టూల్ వినియోగిస్తున్నామని చెప్పారు. వ్యవసాయంలో ఏఐ ద్వారా రైతులకు సాగు సలహాలు అందించడం, డ్రోన్లు వంటి యంత్రాలను అద్దెకు అందుబాటులో ఉంచడం వంటి కార్యక్రమాలను వివరించారు. తెగుళ్లపై ముందస్తు హెచ్చరికలతో రైతులను నష్టాల నుంచి కాపాడుతున్నామని తెలిపారు. గోధార్ యాప్‌తో పశువుల ఆరోగ్య సంరక్షణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

**జూలై కల్లా రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'**

రాష్ట్ర వైద్య రంగంలో విప్లవాత్మక మార్పుగా భావిస్తున్న 'సంజీవని' కార్యక్రమంపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా వివరించారు. కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతమైందని, ఇప్పటికే 2.9 లక్షల మందికి వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 5.2 కోట్ల ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా జూలై 2026 నాటికి ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ 'ఏఐ డాక్టర్' సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

**బిల్‌గేట్స్‌తో మంత్రుల ఇంటరాక్షన్**

ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్ పలు అంశాలపై బిల్ గేట్స్‌ను ప్రశ్నలు అడిగారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు ఆలోచనకు కారణమేంటని పయ్యావుల అడగ్గా... నాడు చంద్రబాబు ఐటీని ప్రోత్సహించడం వల్ల హైదరాబాద్‌కు చెందిన టెక్ నిపుణులు తమ వద్ద ఎక్కువగా ఉండేవారని, వారి సూచన మేరకే అక్కడ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని బిల్ గేట్స్ వివరించారు.

## మూడో వ్యక్తితో చనువు ముప్పే...



అందరి కాళ్ళకు
బంధాలేసే ఓ సుందరీ..!
సిగ్గు లజ్జలేని బ్రతుకు నీకేల..?
పరువు ప్రతిష్టలను కాలరాస్తే..?

అవి గంగలో కలిసిపోతే
ఈ సభ్యసమాజంలో నీ విలువ
గడ్డపోచ కన్నా పలచనే..
వీధిలో శునకముకన్నా హీనమే...

ఎవరు ఎంతగా చనువిచ్చినా
నీ హద్దుల్లోనే నీవు వుండు
ముందుకు దూకితే ముప్పే...
మూడోవ్యక్తితో చనువు తప్పే...
అది నిన్ను నిలువునా
దహించే నివురుగప్పిన నిప్పే..!

కారణం కడలిలో కెరటాలు
ఎంతగా ఎగిసిపడినా
తీరాన్ని తాకితే వినోదమే...
తీరం దాటితే తుఫానే
విధ్వంసమే వినాశనమే..
ఔను జీవితం కూడా అంతే...

అందుకే అందాలు ఆరబోసే
కామంధులకు విందుచేసే
ఓ బంగారు బాపు బొమ్మా
ఈ ఒక్క పచ్చినిజం తెలుసుకోవమ్మా
కాదని ఒక్క అడుగు
ముందుకేసినా...

నీవు గాలిలేని బంతివే...
దారం తెగిన గాలిపటానివే...
నీ బ్రతుకు కుక్కలు చించిన విస్తరే...
ఆ అతి చనువే రేపు కావొచ్చు
నీ బ్రతుకును కాల్చే కారుచిచ్చు
జాగ్రత్త...జాగ్రత్త తస్మాత్ జాగ్రత్త...

రచన:
కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
**పోలయ్య కూకట్లపల్లి**
అత్తాపూర్ హైదరాబాద్
చరవాణి...9110784502

# స్మాల్ సర్క్యులేషన్ పత్రికల అక్రిడిటేషన్ సమస్యలపై సానుకూల స్పందన

**నారా"ప్రతినిధుల వినతిని స్వీకరించిన సమాచార శాఖ డైరెక్టర్**

**జిల్లాల స్థాయి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ**

**చిన్న పత్రికలకు న్యాయం జరిగే దిశగా ప్రభుత్వ స్థాయిలో చర్చలు ప్రారంభం**

**సానుకూల పరిణామంగా భావిస్తున్న జర్నలిస్టులు**

**నవతరం, విజయవాడ**

రాష్ట్రవ్యాప్తంగా చిన్న సర్క్యులేషన్ పత్రికలు ఎదుర్కొంటున్న అక్రిడిటేషన్ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో చర్యలు తీసుకుంటుందని సమాచార & ప్రజా సంబంధాల శాఖ డైరెక్టర్ ఎస్.విశ్వనాథన్ తెలిపారు. విజయవాడలో జరిగిన సమావేశంలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (నారా') ప్రతినిధులు సమగ్ర వినతిపత్రం సమర్పించి చిన్న పత్రికల సమస్యలను వివరించారు. నారా"ఫౌండర్ & నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు ఆధ్వర్యంలో స్మాల్ సర్క్యులేటెడ్ పత్రికల ఎడిటర్లు పాల్గొని, ఇటీవల అమల్లోకి వచ్చిన ఎంపానెల్‌మెంట్ నిబంధనల వల్ల చిన్న పత్రికలు అక్రిడిటేషన్‌కు దూరమవుతున్న పరిస్థితిని వివరించారు.

**చిన్న పత్రికల పరిస్థితిపై ఆందోళన**
**ప్రతినిధులు వెల్లడించిన ముఖ్యాంశాలు:**

గతంలో స్టేట్ హెడ్‌క్వార్టర్స్ అక్రిడిటేషన్ పొందిన అనేక చిన్న పత్రికలు కొత్త ఎంపానెల్‌మెంట్ విధానంతో అర్హత కోల్పోతున్నాయి. జిల్లాల వారీగా అమలవుతున్న ప్రమాణాల్లో అసమానతలు కనిపిస్తున్నాయి. చిన్న పత్రికలకు 6-7 నెలల అటెండెన్స్ కోరుతూ, పెద్ద పత్రికలకు కేవలం 3 నెలల క్లిప్పింగ్స్ మాత్రమే తీసుకోవడం జరుగుతోంది. అటెండెన్స్ నమోదు వ్యవస్థలో పారదర్శకత లేకపోవడం వల్ల హాజరు ఉన్న రోజులు కూడా నమోదు కాకపోవడం వంటి ఫిర్యాదులు ఉన్నాయి.

పబ్లికేషన్ సెంటర్‌లో సమర్పించిన హాజరును ప్రామాణికంగా పరిగణించకుండా ప్రతి జిల్లాలో విడిగా ఆధారాలు అడగడం ప్రాయోగికంగా కష్టసాధ్యమవుతోంది. గతంలో అమలులో ఉన్న మూడు నెలల పత్రికల సమర్పణ విధానం మార్పులతో చిన్న పత్రికలు సాంకేతిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు చేరవేసే ప్రధాన వేది కలుగా ఉన్న చిన్న పత్రికల కొనసాగింపే ప్రశ్నార్థకంగా మారుతోంది.

**డైరెక్టర్ సానుకూల హామీ**

వినతిని స్వీకరించిన డైరెక్టర్ మాట్లాడుతూ చిన్న పత్రికల సమస్యలను సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సంబంధిత మంత్రి స్థాయిలో చర్చించి సాధ్యమైన పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని పేర్కొన్నారు. గతంలో స్టేట్ హెడ్ క్వార్టర్స్‌లో అక్రిడిటేషన్ కలిగిన పత్రికలకు భవిష్యత్తు జాబితాల్లో అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. కమిటీల వ్యవస్థ, అటెండెన్స్ విధానం, ఎంపానెల్‌మెంట్ నిబంధనలపై పునఃపరిశీలన జరుగుతుందని వెల్లడించారు. చిన్న సర్క్యులేషన్ పత్రికలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**జిల్లాల స్థాయి సమస్యలపై ప్రత్యేక స్పందన**

జిల్లాల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై డైరెక్టర్ ప్రత్యేకంగా స్పందిస్తూ జిల్లాల వారీగా స్పెసిఫిక్ సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు.- జిల్లా సమాచార శాఖ అధికారులు స్పందించని పరిస్థితుల్లో తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ప్రత్యక్షంగా ఆదేశాలు జారీ చేస్తానన్నారు. ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, వ్యక్తిగత కారణాల వల్ల కొంతకాలం అటెండెన్స్ లోపించినా చిన్న పత్రికలకు అన్యాయం జరగకుండా సహానుభూతితో వ్యవహరిస్తామని తెలిపారు.- ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన అటెం డెన్స్ సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని పేర్కొన్నారు.

**సమస్యల పరిష్కారానికి నారా సూచనలు**

నారా ప్రతినిధులు తమ వినతిలో ఈ సూచనలు చేశారు. ఎంపానెల్‌మెంట్‌ను అక్రిడి టేషన్‌కు తప్పనిసరి అర్హతగా పరిగణించకూడదు. పత్రికల అనుభవం, నిరంతర ప్రచు రణ, విశ్వసనీయతను ప్రధాన ప్రమాణాలుగా తీసుకోవాలి. అటెండెన్స్ నమోదు వ్యవస్థను డిజిటల్ విధానంలో పారదర్శ కంగా అమలు చేయాలి. చిన్న సర్క్యులేషన్ పత్రికలకు ప్రత్యేక రక్షణాత్మక విధానం రూపొం దించాలి.



జిల్లాల మధ్య తారతమ్య విధానాలను తొలగించి సమాన ప్రమా ణాలు అమలు చేయాలి.

**న్యాయం జరుగుతుందనే ఆశాభావం**

సమావేశం అనంతరం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, చిన్న పత్రికల సమస్యలు త్వరలో పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో స్థానిక మీడియా పాత్రను బలపరచే దిశగా ఈ చర్యలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

సమావేశంలో పాల్గొన్న వారు ఈ సమావేశంలో NARA ఫౌండర్ & నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్ర బాబు, క్యాపిటల్ వాయిస్ ఎడిటర్ పి బుచ్చిబాబు, ఈపీపీ కుమార్, గరుడవేగ ఎడిటర్ రమేష్, రాజధాని వాయిస్ ఎడిటర్ పూర్ణచంద్రరావు, ఉమెన్స్ వింగ్ నేషనల్ ప్రెసిడెంట్ మద్దినేని మానస, వివిధ చిన్న సర్క్యులేషన్ పత్రికల ఎడిటర్లు, ప్రతినిధులు పాల్గొని తమ సమస్యలను వివరించారు. చిన్న పత్రికలకు న్యాయం జరిగే దిశగా ప్రభుత్వ స్థాయిలో చర్చలు ప్రారంభమవడం సానుకూల పరిణామంగా భావిస్తున్నామని సంఘం ప్రతినిధులు తెలిపారు.

# అప్పుల ఊబి నుండి.. అభివృద్ధివైపు

**సంక్షేమం.. అభివృద్ధి ఎజెండాగా రాష్ట్ర బడ్జెట్**

**జనసేన పార్టీ పలాస పట్టణ నేత నందిగాం ధర్మారావు**

**నవతరం, పలాస**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన 2026-27 వార్షిక బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం, అన్నదాతల సంక్షేమం, మహిళా సాధికారిత, విద్యాభివృద్ధి, మౌలిక రంగ సదుపాయాలు విస్తరణ లక్ష్యాలుగా రూపొందించిన ఈ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో తోడ్పాటు ఇస్తుందని జనసేన పార్టీ పలాస పట్టణ యువజన నేత నందిగాం ధర్మారావు వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన పలాసలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సమగ్రంగా విశ్లేషించి, సమతుల్య దృక్పథంతో కేటాయింపులు చేయబడిన తీరు కూటమి ప్రభుత్వ పరిపాలన దక్షతకు స్పష్టంగా ప్రతిబింబిస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా ఈ బడ్జెట్ రూపకల్పన జరిగినట్లు స్పష్టమవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలతో వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు ఈ బడ్జెట్ ఒక వరమని నందిగాం ధర్మారావు కొనియాడారు. రోడ్లు, ఓడరేవులు, విమానాశ్రయాలకు 13 వేల కోట్ల రూపాయలు కేటాయింపు శుభపరిణామన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు వలన నిన్నటి వరకు అప్పులు ఊబిలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి వైపు పరుగు తీసేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ కేటాయింపుల వివరాలను నిశితంగా పరిశీలించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్దేశించుకున్న లక్ష్యాలను ఈ బడ్జెట్ ద్వారా మరింత వేగంగా చేరువ అవ్వచ్చునని తన విశ్వాసాన్ని నందిగాం ధర్మారావు స్పష్టం చేశారు. ప్రజల అవసరాలు, సంక్షేమం, అభివృద్ధి అంశాలను దృష్టిలో ఉంచుకొని విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, యువతకు ఉపాధి వంటి కీలక రంగాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. గ్రామీణ రహదారులు, తాగునీటి పథకాలు, పారిశ్రామిక అభివృద్ధి, ఐటీ రంగ ప్రోత్సాహానికి కేటాయించిన నిధులు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది ఈ బడ్జెట్ వేస్తుందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు శ్రీకాకుళం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించడం వల్ల జీడిమామిడి మరింత విస్తరించేందుకు జీడి క్లస్టర్ ఏర్పాటు చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అంతేకాక మూలపేట పోర్టు సకాలంలో నిర్మాణం పూర్తి కాబట్టే వ్యవసాయ ఆధారిత వస్తువులు ఎగుమతులు, దిగుమతులకు ఎంతో ఉపయోగం ఉంటుందని, అలాగే పారిశ్రామిక రంగం విస్తరించే అవకాశం ఉందన్నారు.



# కొత్త మోసం విధానం

**30 నిమిషాల్లో జీవితాన్ని అప్పుల్లోకి నెట్టేస్తుంది**

ఇది సాధారణ ఫోన్ స్కామ్ కాదు...
ఇది మరింత ప్రమాదకరం.
వాళ్లు మీ డబ్బు, పాస్‌వర్డ్, ఓటీపీ అడగరు.
వాళ్లు కోరేది మీ మంచితనం మాత్రమే.
ఇటీవల మాల్స్, మెట్రో స్టేషన్స్, మార్కెట్లు, పబ్లిక్ ప్రదేశాలలో ఒక కొత్త మోసం జరుగుతోంది.
సాధారణంగా బాగా డ్రెస్ వేసుకున్న మధ్యవయసు లేదా వృద్ధులు ఇలా అంటారు:
"నా ఫోన్ ఎలా వాడాలో తెలియదు"
"పెన్షన్ చెక్ చేయాలి"
"తప్పుగా బటన్ నొక్కాను"
"ఒక్కసారి చూసి చెబుతారా"
మీరు సహాయం చేస్తారని ఆశించి ఫోన్ మీచేతిలో ఇస్తారు.
?? అసలు ప్రమాదం ఇక్కడ మొదలవుతుంది.
ఆ ఫోన్ ఇప్పటికే:
వీడియో కాల్‌లో ఉంటుంది లేదా
స్క్రీన్ రికార్డింగ్ ఆన్‌లో ఉంటుంది లేదా
ఫేస్ రికగ్నిషన్ అనుమతులు ఇచ్చి ఉంటుంది.
అంటే...
ఎవరో మిమ్మల్ని చూస్తూ ఉంటారు --- మీరు మాత్రం సహాయం చేస్తున్నానని అనుకుంటారు.
ఇదిఒక X బయోమెట్రిక్ ఐడెంటిటీ స్కామ్.
వారు దొంగిలించేది:
మీరు ఫోన్ పట్టుకుంటే ? ఫింగర్ ప్రింట్
మీరు మాట్లాడితే ? వాయిస్
మీరు స్క్రీన్ వైపు చూస్తే ? ఫేస్ డేటా
ఈమూడు కలిస్తే ---
మీ డిజిటల్ క్లోన్ తయారు చేయవచ్చు.
తరువాత ఏమవుతుంది?
మీ పేరుతో:
ఆన్‌లైన్ లోన్స్,
క్రెడిట్ ఫైనాన్స్,
కాష్ లోన్స్,
ఫేస్ ఆ వాయిస్ వెరిఫికేషన్ ఆటోమేటిక్‌గా పాస్ అవుతుంది.
30 నిమిషాల్లో మీపేరుతో లక్షలు/కోట్ల అప్పు తీసుకుంటారు.
మీడబ్బు పోదు...
మీరు అప్పుల్లో మునిగిపోతారు.
తప్పక గుర్తుంచుకోండి -3 నియమాలు
పరిచయం లేని వ్యక్తి ఫోన్ ఎప్పుడూ చేతిలో తీసుకోకండి.
తెలియని వీడియో కాల్స్ వెంటనే కట్ చేయండి.
కెమెరా ముందు మాట్లాడమంటే అసలు మాట్లాడకండి.
చివరి హెచ్చరిక
"నేను తెలివైన వాడిని - నాకు ఏమీ జరగదు"
అనే నమ్మకాన్నే మోసగాళ్లు వాడుకుంటారు.
మీ కుటుంబసభ్యులకు, పెద్దలకు, పిల్లలకు తప్పకుండా చెప్పండి.
ఒక్కరికి చెప్పడం = ఒకరిని కాపాడటం.

**ఉద్దానప్రాంతంలో రెచ్చిపోతున్న**

# ఇసుక మట్టిగ్రావెల్ మాఫియాలు.....!

బహుదానుతోడేస్తున్న ఇసుకాసురులు
ట్రాక్టర్లలో లోడింగ్...
తోటల్లో డంపింగ్
పగలు రాత్రి తేడాలేనేలేదు అదే పని....!

**నవతరం, బహుదనది (ఇచ్చాపురం)**



మనల్ని ఎవడ్రా ఆపేదంటూ దోపిడి అధికార పార్టీ నేతల కనుసన్నులోఅక్రమ వ్యాపారంలి ముఠాగా ఏర్పడి కొల్లగొడుతున్న వైనంలి అండదండలు అందిస్తున్న నేతలు అక్రమ సంపాదనతో మూతికడుతున్నారు సార్ కుఅందుతున్న ముడుపులు అని వినికిడి కళ్లు మూసుకున్న అధికారులు ప్రమాదం అంచున బహుదాలి...! ప్రజలలో భవిష్యత్తు నష్టాల కోసం కానీబహుదనది భవిష్యత్తు ప్రశ్నార్ధకమే అనే పరిస్థితి ఉన్న స్థానికులు ప్రతిపక్షాలు భయమో, నయమో, కానీ సరైనటువంటి వ్యతిరేకత కనిపించడం లేదని తటస్థ వాదులు వాదన, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వెనుక గోదావరి వినికిడి, "మునుపెన్నడు ఇంతలా విచ్చలవిడిగా సహజ వనరుల దోపిడీలు యదేచ్ఛగా జరగలేదని ఉద్దాన ప్రాంతంలోని వాసులు వా పోవుచున్నారు... త్వరలో పూర్తి వివరాలతో మీ ముందుకు...

## ప్రభుత్వ విప్ శ్రీమతి యనమల దివ్య జన్మదినం సందర్భంగా తుని టౌన్ టీడీపీ పలు సేవా కార్యక్రమాలు


**నవతరం, తుని**

ప్రభుత్వ విప్ శ్రీమతి యనమల దివ్య జన్మదినం సందర్భంగా తుని టౌన్ టీడీపీ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో భాగంగా అన్నదాన కార్యక్రమాలు భారీ స్థాయిలో జరిగాయి. స్థానిక ఏరియా ఆసుపత్రిలో 800మంది గర్భిణీలకు రుచికరమైన భోజనాలు వడ్డించారు. అలాగే అన్నా కేంటిన్‌లో ఇవాళ ఉదయం అల్పాహారం మధ్యాహ్నం రాత్రి భోజనాలను టీడీపీ శ్రేణులు సమకూర్చారు. జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు యినుగంటి సత్య నారాయణ, చైర్ పర్సన్ నార్ల భువన సుందరి రత్నాజీ, కుసుమంచి సత్యనారాయణ, సూరంపూడి చంద్రశేఖర్ సిటీ కేబుల్ ఎండీ చోడిశెట్టి త్రిమూర్తి స్వామి, మోతుకూరి వెంకటేష్, పోలిశెట్టి రామలింగేశ్వరరావు, పరవాడ తాతబాబు, మళ్ళ గణేష్, కుండల రాంబాబు, కుక్కడపు బాలాజీ, తటవర్తి రాజా, దంతులూరి బాబు, చిం తకాయల భారతీ ప్రసాద్, కర్రి శ్రీదేవి, జనసేన నాయకులు వంగలపూడి నాగేంద్ర, అద్దేపల్లి బాలాజీ, ఏరియా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు పాల్గొన్న వైఎస్ఆర్‌సీపీ నేతలు

**నవతరం, పరవాడ**

పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీలో వెలిసిన ఉమ రామలింగేశ్వర స్వామి వారి ఆలయం నందు మహా శివరాత్రి సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బొంది అచ్చిబాబు ఆధ్వర్యంలో సముద్ర తీరం నందు ఏర్పాటు చేసిన మహా రుద్రాభిషేకం, హోమం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గండి రవి కుమార్, పరవాడ మండల వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, భారణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, 85వ వార్డ్ ఉప అధ్యక్షులు గెంజి సురేష్, వై.సి.పి నాయకులు దుడ దేముడు, మైలపల్లి జగన్, మండల ప్రధాన కార్యదర్శి స్పీడ్ మసేను, తదితరులు పాల్గొన్నారు.



# బివియన్ పాఠశాలలో విజ్ఞానశాస్త్ర ప్రదర్శన

**నవతరం, గాజువాక**

జీవీఎంసీ 70వ వార్డుపరిధి చట్టివానిపాలెం వద్దగల భాస్కర్ విద్యానికేతన్ పాఠశాలలో సైన్స్ ప్రయోగాల ప్రదర్శన ఈ మాసం 21వ తారీఖున నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాదికారి యన్ ప్రేమకుమార్‌ను పాఠశాల కరస్పాండెంట్ పాలవలస భాస్కరరావు ఆయన కార్యాలయం కలిసి సైన్స్ ఎగ్జిబిషన్ గురించి వివరించారు, అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ ఇలాంటి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన విద్యా ర్థులకు చాలా ఉపయోగమని, కనుక రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తుందని, అన్నీ పాఠశాలల యాజమాన్యం వారు ఇలాంటి కార్యక్రమాలు చేయాలని సూచించారు. స్కూల్ కరెస్పాండంట్ భాస్కర్ రావు మాట్లాడుతూ గాజువాక పరిసర ప్రాంతంలో వున్న వివిధ ప్రైవేట్ పాఠశాలలు వారు ఈ సైన్స్ ప్రదర్శనలో వారి విద్యార్థులుతో పాటు పాల్గొనాలని కోరారు. కాగా ఈ సైన్సు ప్రదర్శనశాలలో వివిధ రకాల ఒక వెయ్యి పురాతన నాణాలు, స్టాంపల ప్రదర్శన కూడా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిప్సా అధ్యక్షుడు బి.శ్రీనివాస రావు, పి.మురళీ సుందర్, బి.చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

Printed by SIRIGIRI VARADARAJU, and published by SIRIGIRI VARADARAJU, on behalf of SIRIGIRI VARADARAJU, and printed at : Krathi Publications, D.No.18-11-12/1, Krishna Nagar, ward-39, RAJAHMUNDRY, EAST GODAWARI DIST. ANDHRA PRADESH STATE - 533 101, Published at : Kranthi Publications, D.No. : 18-11-12/1, Krishna Nagar Ward-39, RAJAHMUNDRY, EAST GODAWARI DIST, ANDHRA PRADESH STATE - 533101, Editor : SIRIGIRI VARADARAJU, Email: navataramraju@gmail.com, Cell : 9959007255